**ప్రజల మాట ప్రగతి బాట**



# కామారెడ్డిలో కారు జోరు

- భారీగా చేరికలు
- స్వచ్ఛందంగా మద్దతు ప్రకటిస్తున్న ప్రజలు

కామారెడ్డి, నవంబర్ 23 : బీఆర్ఎస్ పార్టీలోకి చేరికల జోరు కొనసాగుతున్నది. జిల్లా కేంద్రంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ముజీబుద్దీన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నిట్టు వేణుగోపాల్‌రావు సమక్షంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు, ఆరెకటిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఏకే బాలాజీ, మహిళా మోర్చా అధ్యక్షురాలు దువ్వల విజయలక్ష్మి తదితరులు బీజేపీకి రాజీనామా చేసి గురువారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించడానికి కామారెడ్డిలోని చాలా మంది బీఆర్ఎస్‌లో చేరుతున్నారని అన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ అర్కల ప్రభాకర్ యాదవ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌లో చేరిన 50 మంది యువకులు**

భిక్కనూరు, నవంబర్ 23 : మండలం కేంద్రంలో వివిధ పార్టీలకు చెందిన 50 మంది యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. తెలంగాణ జాగృతి యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు శ్రీరాం వెంకటేశ్ ఆధ్వర్యంలో, కేసీఆర్ బావమరిది జోగినిపల్లి శ్రీనివాస్‌రావు సమక్షంలో గురువారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ.. కామారెడ్డిలో సీఎం కేసీఆర్ లక్ష పైచిలుకులు ఓట్ల మెజార్టీతో గెలవబోతున్నాడని అన్నారు. కార్యక్రమంలో జాగృతి విభాగం సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు చక్రధర్, రమేశ్, నవీన్, మనీశ్, మల్లారెడ్డి, రాకేశ్, సిద్ధూ, ఖుర్షీద్, అజ్జు, చింటూ, సాయితేజ పాల్గొన్నారు.

**తిమ్మయ్యగారి సుభాష్‌రెడ్డి సమక్షంలో..**

బీబీపేట్, నవంబర్ 23 : బీబీపేట్ మండలంలోని జనగామ గ్రామంలో కామారెడ్డి నియోజకవర్గ ఎన్నికల సమన్వయ కమిటీ సభ్యుడు తిమ్మయ్యగారి సుభాష్‌రెడ్డి సమక్షంలో గురువారం పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీబీపేట్ మండల కేంద్రానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ సత్తయ్య, బీబీపేట్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బోయిని సత్తయ్య, మండలంలో మాందాపూర్ గ్రామానికి చెందిన రజక సంఘం సభ్యులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు వెంకట్‌గౌడ్, ఎంపీపీ బాలమణి, వైస్ ఎంపీపీ రవీందర్‌రెడ్డి, వెంకట్‌రావు, మాజీ సర్పంచ్ మట్ట శ్రీనివాస్, సైదుగారి అశోక్‌గౌడ్, నాగరాజ్‌గౌడ్, స్వామి, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ముజీబుద్దీన్, బీఆర్ఎస్ నాయకుడు నిట్టు వేణుగోపాల్ రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న బీజేపీ నాయకులు



కేసీఆర్ బావమరిది జోగినిపల్లి శ్రీనివాస్‌రావు , తెలంగాణ జాగృతి యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు శ్రీరాం వెంకటేశ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరిన ఆయా పార్టీ నాయకులు



కామారెడ్డి నియోజకవర్గ ఎన్నికల సమన్వయ కమిటీ సభ్యుడు తిమ్మయ్యగారి సుభాష్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన నాయకులు

# తప్పుడు ప్రచారాలు మానుకోవాలి

- ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్
- కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపిద్దాం

భిక్కనూరు, నవంబర్ 23 : సీఎం కేసీఆర్ కామారెడ్డికి వస్తే భూములు గుంజుకుంటాడని కాంగ్రెస్, బీజేపీ అసత్య ఆరోపణలు చేస్తున్నారని, భూములు లాక్కునే అవసరం కేసీఆర్‌కు లేదని, అనవసరంగా తప్పుడు ప్రచారం చేయడం మానుకోవాలని ప్రభుత్వ విప్ గంపగోవర్ధన్ అన్నారు. కామారెడ్డి నుంచి పోటీ చేస్తున్న సీఎం కేసీఆర్ తరపున భిక్కనూరు మండలంలోని బస్వాపూర్, ఇస్సన్నపల్లి, భాగిర్తిపల్లి, కంచర్ల, మల్లుపల్లి గ్రామా ల్లో గురువారం రోడ్ షోలు, కార్నర్ మీటింగ్‌లు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ తొమ్మిదిన్నర ఏండ్ల పాలనలో ఒక గుంట భూమి కూడా ఎక్కడైనా లాక్కున్నాడా అని ప్రశ్నించారు. తప్పుడు ప్రచారం చేస్తున్న కాంగ్రెస్, బీజేపీ నాయకులకు ప్రజలు ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. సీఎం కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. లేనిపోని అసత్య ప్రచారాలు మానుకోవాలని, గ్రామాల్లో ఉండే బీజేపీ, కాంగ్రెస్ నాయకులు ఒక్కసారి ఆలోచించి రాష్ట్ర ప్రభుత్వ హయాంలో చేసిన, చేస్తున్న అభివృద్ధిని గుర్తించి కేసీఆర్‌కు మద్దతు పలకాలన్నారు. తనకు రాజకీయ జన్మనిచ్చిన బస్వాపూర్ గ్రామానికి చెడ్డ పేరు తీసుకొచ్చే పని ఎప్పటికీ చేయబోనని స్పష్టం చేశారు. మీ ఆశీర్వదంతోనే ఈ స్థాయికి ఎదిగానన్న విషయాన్ని మరిచిపోనని, సీఎం కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తే బీఆర్ఎస్ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చాక కామారెడ్డి నియోజకవర్గం రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో రాగనే పింఛన్ రాని వారికి, బీడీ కార్మికుల కాటఫ్ తేదీని ఎత్తి వేసి ప్రతి ఒక్కరికీ పింఛన్ ఇస్తామని, 18 ఏండ్లు నిండిన ప్రతి మహిళకు సౌభాగ్యలక్ష్మి స్కీమ్ ద్వారా మూడు వేల రూపాయలు అందిస్తామన్నారు. ఈ నెల 30 వరకు రైతులందరికీ రైతుబంధు వస్తదని అన్నారు. అధికారమే పరమావధిగా అసత్య ప్రచారాలు చేస్తున్న వారి మాటలను ప్రజలు నమ్మొద్దని అన్నారు.

**మార్కెట్ కమిటీ చైర్మన్‌ను పరామర్శించి ప్రభుత్వ విప్**

అనారోగ్యంతో చికిత్స పొందుతున్న భిక్కనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంత్ రెడ్డిని పెద్దమల్లారెడ్డిలోని ఆయన ఇంటికి ప్రభుత్వ విప్ గంపగోవర్ధన్ వెళ్లి పరామర్శించారు. కార్యక్రమంలో ఎంపీపీ గాల్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నర్సింహారెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ కిష్టాగౌడ్, ఆయా గ్రామాల సర్పంచులు మంజుల, మల్లారెడ్డి, గుడిసే రాములు, నాగలక్ష్మి, చంద్రకళ, పల్లపు లలిత, శంకర్, ఎంపీటీసీలు లీలవతి, బాలాగౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోపాల్, ఎస్సీ సెల్ కన్వీనర్ తుడుం స్వామి, ఉప సర్పంచ్ భిక్షపతి, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సిద్ధరాంరెడ్డి, విండో వైస్ చైర్మన్ మద్ది స్వామి, యువజన విభాగం అధ్యక్షుడు రంజిత్ వర్మ, మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బస్వాపూర్‌లో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ గంపగోవర్ధన్



ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్‌కు బోనాలతో స్వాగతం పలుకుతున్న మహిళలు




విప్ కార్నర్ మీటింగ్ హాజరైన ప్రజలు

## జోరుగా కొనసాగుతున్న బీఆర్ఎస్ ప్రచారం



పాత రాజంపేట్‌లో ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ నిట్టు జాహ్నవి

కామారెడ్డి/భిక్కనూరు, నవంబర్ 23 : కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని పాత రాజంపేటలో కామారెడ్డి నుంచి పోటీ చేస్తున్న సీఎం కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని గురువారం మున్సిపల్ చైర్‌పర్సన్ నిట్టు జాహ్నవి జోరుగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించి కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. 47వ వార్డులో కౌన్సిలర్ గెరిగంటి స్వప్న, లక్ష్మీనారాయణ బొట్టు పెట్టి కేసీఆర్‌ను గెలిపించాలని ప్రచారం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కౌన్సిలరు రూప రవికుమార్, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు. భిక్కనూరులో ఫుడ్ కమిషన్ మాజీ చైర్మన్ తిర్మల్‌రెడ్డి, ఎంపీపీ గాల్‌రెడ్డి ఆధ్వర్యంలో కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ తునికి వేణు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సింహారెడ్డి, రైతుబంధు మండల కన్వీనర్ రాంచంద్రం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజమౌళి, విండో చైర్మన్ భూమయ్య, ఉప సర్పంచ్ నరేశ్, మహిళా విభాగం అధ్యక్షురాలు దేవర లక్ష్మి, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



భిక్కనూరులో ప్రచారం చేస్తున్న ఫుడ్ కమిషన్ మాజీ చైర్మన్ తిర్మల్‌రెడ్డి